www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య బట్టుగంగారావు
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు
పువ్వల ఆనంద్

సంపుటి : 1 | సంచిక :11 | 14-12-2020 | పుటలు : 4

## నన్నయలో కోవిడ్ పరీక్షలు



డాక్టర్ కు అభినందనలు తెలుపుతున్న వీసీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సోమవారం రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కోవిడ్ పరీక్షలను నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సి.ఎస్.ఈ అధ్యాపకురాలు త్రిత్వ జ్యోతి కిరణ్ కన్వీనర్ గా వ్యవహరించిన ఈ క్యాంపుకు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కోవిడ్ పరీక్షలను ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులకు రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రవికుమార్‌ను వీసీ సన్మానించి అభినందించారు. విశ్వవిద్యాలయంలో కోవిడ్ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలుపరుస్తున్నామని వీసీ తెలిపారు.

## నన్నయలో రూరల్ మేనేజ్‌మెంట్ కోర్సు ఏర్పాటు చేస్తాం...

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

(మీడియాసెల్ 8-12-20) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి రూరల్ మేనేజ్మెంట్ కోర్సును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం 'గ్రామీణ నిర్వహణ పాఠ్య ప్రణాళిక వర్క్‌షాప్'ను నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ మరియు మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాయానికి మరియు మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్‌కు మధ్య విద్యాపరమైన, పరిశోధనపరమైన అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. దేశ ధాన్యాగారంగా విశిష్ట గ్రామీణ నేపథ్యం కలిగిన ఉభయ గోదావరి జిల్లాల గ్రామీణ అభివృద్ధికి రూరల్ మేనేజ్మెంట్ కోర్స్, రూరల్ ఎంటర్ప్రెన్యూర్షిప్ లు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. మిగిలిన కోర్సులకు భిన్నంగా క్షేత్రస్థాయిలో ఫలితాలు వచ్చే విధంగా ఈ కోర్సు ఉండబోతుందని తెలిపారు. రూరల్ మేనేజ్మెంట్‌లో నిష్ణాతులైన అధ్యాపకులు, మేధావులు దీనికి సమగ్రమైన పాఠ్య ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో ఎగుమతులు చేసే విధంగా దళారీ వ్యవస్థను నిర్మూలించి వ్యాపార లావాదేవీలను నిర్వహించే సామర్థ్యం గ్రామీణ ప్రాంతాల వారికి కల్పించాలని అన్నారు. ఇటువంటి నూతన విధానాలతో గ్రామీణ ప్రాంతాలను విద్యాపరంగా అభివృద్ధి చేసే మార్గాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, యూని వర్సిటీ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆచార్య ఎస్.టేకి, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డబ్ల్యు.జి.ప్రసన్నకుమార్, డైరెక్టర్ ఆచార్య చేతన్, రీజనల్ కోఆర్డినేటర్ జె.పద్మ, ఏపీ కోఆర్డినేటర్ ఎం సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ

### కాలం



కాలానికి ఒక రూపం లేదు. దానికి పాపం లేదు.
అంధ యుగమైనా, స్వర్ణ యుగమైనా అది మన ప్రతిబింబం.
కాలం వలయం లాంటిది. దానికి కేంద్రం లేదు. ఎవరికి వారే ఇచ్ఛా ప్రయత్న బలంతో వర్చోజ్వల వలయాలను సృష్టించగలుగుతారు.
కాలం జాలం లాంటిది.. కళ్ళు మూసుకుని నడిస్తే ఉచ్చులో పడతారు
శక్తిపరుడు,యుక్తిపరుడు దాన్ని ఛేదిస్తాడు.
కాలం సవాల్ వంటిది.
సాహసవంతుడు అందుకుని ముందుకు సాగి పోతాడు.

\- తిలక్

(అమృతం కురిసిన రాత్రి)

## విశ్వవిద్యాలయ అలుమ్ని ఏర్పాటు చేయాలి

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

(మీడియాసెల్ 7-12-20) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణ కళాశాలల అలుమ్నిలను ఏర్పాటు చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘమైన స్పృహ అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్ర కిషోర్ సోమవారం వీసీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయాన్ని ప్రముఖ విద్యాభివృద్ధి కేంద్రంగా, తన కృషి, పట్టుదల దీక్షతో అనన్య సామాన్యమైన సేవలందిస్తున్న వీసీ మొక్కా జగన్నాథరావును ప్రశంశించి సన్మానించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గత సంవత్సరం అమెరికాలో అంతర్జాతీయ సైకాలజీ సదస్సులలో పాల్గొని, నన్నయ యూనివర్సిటీ స్పృహ తరపున పలు యూనివర్సిటీలకు వెళ్లి, అక్కడ ఆచార్యులను కలిసి మన్ననలు పొందారని అన్నారు. ఇటీవల APA (అమెరికా సైకాలజికల్ అసోసియేషన్ ) సభ్యులు గా ఎంపికైన ప్రముఖ క్రీడాకారులు, స్పృహ అధ్యక్షులు నాగేంద్ర కిషోర్, కార్యదర్శి ఎస్.రాజేష్‌కన్నాలను వీసీ ప్రశంసించి సన్మానించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణ కళాశాలల్లో అలుమ్ని స్థాపన మరియు కార్యక్రమా లపై సమగ్రమైన కార్యాచరణ రూపొందించాలని వారికి తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిదర్శనంగా ఉండే అలుమ్ని విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఉన్న ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ కళా శాలలకు ప్రత్యేక అలుమ్నిలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. దేశ విదేశాల్లోని విద్యార్థులను ఏకతాటి పైకి తీసుకువచ్చి ప్రపంచ దేశాలలో నన్నయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని వికసింప చేయాలని తెలియజేశారు. దీనిపై సుంకర నాగేంద్ర కిషోర్ మాట్లాడుతూ వీసీ సూచన మేరకు క్యాంపస్‌లోని నాలుగు కళాశాలలకు అలుమ్ని ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వీసీ ఆలోచనలకు అనుగుణంగా విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజీ విభాగ అధ్యాపకులు డా. పదాల రాజశేఖర్, స్పృహ అసోసియేషన్ సెక్రెటరీ రాజేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు.



వీసీ ని సన్మానిస్తున్న సుంకర నాగేంద్ర కిషోర్

# సంపాదకీయం



## సాధన

చీకటి చిక్కగా ఉన్నచోట వెలుగు కిరణాన్ని పుట్టించాలి. కుటుంబం క్రమశిక్షణతో ఉండాలంటే.... ఇంట్లో వాళ్ళు తీసుకునే ప్రతి నిర్ణయం జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యమైన కాగితాలు, వస్తువులు కూడా అంతే. దీనినే మనం పద్ధతి అంటాం. పద్ధతి ప్రగతి పథానికి పునాది. అది కుటుంబానికే కాదు... ఏ వ్యవస్థకైనా వర్తించే విషయం.

దేశ పటం - దేశం కాదు. దేశ పటం సంకేతం. దేశం వాస్తవం. విశ్వవిద్యాలయ చిహ్నం, భవనాల ఫోటోలు సంకేతాలు. అది అందిస్తున్న విజ్ఞానం, పరిశోధనలు, విలువలు, విజయాలు, ఆచార్యుల ప్రణాళికలు, ప్రవర్తనలు,ఉద్యోగుల సహకారం,విద్యార్థులపట్ల వ్యవహరించే తీరు.... ఇదీ విశ్వవిద్యాలయం.

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మాణమవుతుందని ఆచార్య కొఠారి చాలాకాలం క్రితం చెప్పిన మాట.స్వామి రంగనాథానంద 'మారుతున్న సమాజానికి శాశ్వత విలువలు' గ్రంథ సంపుటాల్లో 'మానవ ఔన్నత్యం కోసం విద్య' అనేది ఒకటి.ఏ ఔన్నత్యం కోసం ఈ వ్యవస్థ నడుస్తుందో అది శాశ్వతమైంది. వ్యవస్థ శాశ్వతం - వ్యక్తులు తాత్కాలికం ! వ్యక్తుల సమష్టి కృషితో వ్యవస్థలు నడుస్తుంటాయి. ఆ వెలుగులో వ్యక్తి కాంతివంతంగా కనిపిస్తాడు. ఈ కాంతి తనవల్లనే అనుకోవటం భ్రమ.ఆ కాంతిలో నేనున్నానని అనుకోవటం వినయం!!

ఈ శతాబ్దపు ప్రారంభం - నన్నయ విశ్వవిద్యాలయం ఆవిర్భావం.చిరకాలం వెలుగొందే విద్యా జ్యోతి ఇది. తరతరాలుగా భావితరాల విద్యార్థుల పాదముద్రలు ఈ నేలపై విజ్ఞానాన్వేషణ కోసం అడుగు పెడతాయి. అందుకోసమే గతం అవగతం కావాలన్నా , వర్తమానం వర్ధమానం అవ్వాలన్నా, భవితవ్యం బాగుండాలన్నా అంతర్జాతీయ ప్రామాణిక గుర్తింపు, జాతీయ విద్యా ప్రమాణాల మదింపులో ఒక స్థాయి అవసరం.(ISO, NAAC)

వ్యవస్థ ప్రారంభానికి పునాదులుగా ఉన్న వ్యక్తులపైనే బాధ్యతలుంటాయి. పునాదిరాళ్లు ఎప్పుడూ భవనాన్ని చూడలేవు. కానీ ఆ భవనం ఆ పునాది రాళ్ళపైనే నిలబడి ఉందనేది సత్యం!! కొత్త మార్గాలకై, కొత్త మార్గాలపై జగన్నాథ రథచక్రాలు పయనిస్తున్నప్పుడు విజయ నాదాలతో, విశ్వ గీతాలతో పరిశ్రమిస్తూ కదలటమే మన ముందున్న కర్తవ్యం! లక్ష్యం !!

*స్వప్నం నిజమవుతుంది. సాధన సత్ఫలితాన్నిస్తుంది. అనంతమైన ఆనందం, ఆహ్వానం మన చేతుల్లోనే ఉంది.జయోస్తు!!*

## వీసీని కలిసిన రెడ్ క్రాస్ చైర్మన్



వీసీకి రెడ్ క్రాస్ మాస్కులు అందిస్తున్న దృశ్యం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ను తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.వి.రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్ క్రాస్ మాస్కులను వీసీకి అందజేసి విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం మరియు రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెడ్ క్రాస్ బస్‌షెల్టర్ ను త్వరలో పూర్తి చేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో రెడ్ క్రాస్ సేవలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఉభయగోదావరి జిల్లా విద్యా కేంద్రంగా ఉన్న నన్నయ విశ్వవిద్యాలయాభివృద్ధికి మనమంతా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

### యూజీసీ కోర్సులకు దరఖాస్తులకు

# డిసెంబరు 20 వరకు గడువు పెంపు

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**



**మీడియా సెల్, 11.12.20** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో యూజీసీ-ఎన్.ఎస్.క్యు.ఎఫ్ లో 9 కోర్సుల అడ్మిషన్స్ దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. యూజీసీ ఇచ్చిన అవకాశం మేరకు గడువు పొడిగింపుపై విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఈ కోర్సులకు సంబంధించిన వివరాలను వీసీ తెలుపుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్.వర్క్ (ఎన్.ఎస్.క్యు.ఎఫ్)కు సంబంధించిన 9 కోర్సులను ప్రారంభించామన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. యూజీసీ కోర్సులను అందరికీ అందించాలనే ఉద్దేశంతో ఈనెల 20వ తేది వరకు పెంచిన దరఖాస్తు గడువును సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకున్నవారికి ఈ నెల 21వ తేదీ నుంచి 25 వతేదీవరకు అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కోర్సులకు దరఖాస్తులను ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ విధానంలో కూడా చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దీనిలో ఒక పిహెచ్.డి ప్రోగ్రామ్, మూడు పీజీ డిప్లమా ప్రోగ్రామ్స్, ఐదు సర్టిఫికెట్టు ప్రోగ్రామ్ లకు సంబంధించిన తొమ్మిది కోర్సులు ఉన్నాయని వాటి వివరాలను వీసీ వెల్లడించారు.

- 1. పీహెచ్.డీ - పారిశ్రామిక కెమిస్ట్రీలో కెమికల్ అండ్ పెట్రోకెమికల్స్ / రీసెర్చ్ డిగ్రీ ఇన్ ఇండస్ట్రీ కెమిస్ట్రీ యుజిసి (ఎం.ఫిల్ / పిహెచ్‌డి డిగ్రీల అవార్డుకు కనీస ప్రమాణాలు మరియు విధానాలు) నిబంధనలు, 2016 ప్రకారం అర్హత.
- 2. పిజి డిప్లొమా కోర్సు (1 సంవత్సరం) హైడ్రోకార్బన్స్ / మడ్ లాగింగ్‌లో పిజి డిప్లొమా
  **అర్హత :** M.Sc జియాలజీ / జియోఫిజిక్స్ బి.టెక్ పెట్రోలియం ఎక్సప్లోరెషన్
- 3. ఇన్ ఫార్మా ఇండస్ట్రీ టెక్నిక్స్ లో పిజి డిప్లొమా కోర్సు
  **అర్హత:** ఒక అంశంగా కెమిస్ట్రీతో ఏదైనా డిగ్రీ బి. ఫార్మసీ / ఎం. ఫార్మసీ
- 4. సేంద్రియ సంశ్లేషణ మరియు విశ్లేషణాత్మక సాంకేతికతలలో పిజి డిప్లొమా
  **అర్హత:** కెమిస్ట్రీతో ఏదైనా డిగ్రీ ఒక సబ్జెక్టుగా.
- 5. సర్టిఫికేట్ కోర్సు (6 నెలలు) ఆక్వా కల్చర్ ఫీడ్ తయారీ, విశ్లేషణ మరియు నిర్వహణలో సర్టిఫికేట్ కోర్సు
  **అర్హత:** ఏదైనా లైఫ్ సైన్సెస్ డిగ్రీ
- 6. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ యొక్క ఫండమెంటల్స్ మరియు అప్లికేషన్స్ లో సర్టిఫికేట్ కోర్సు
  **అర్హత:** (10 + 2)
- 7. ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ లో సర్టిఫికేట్ కోర్సు
  **అర్హత:** ఏదైనా డిగ్రీ
- 8. కౌన్సెలింగ్ నైపుణ్యాలలో సర్టిఫికేట్ కోర్సు
  **అర్హత:** ఏదైనా డిగ్రీ
- 9. పుట్టగొడుగుల సాగులో సర్టిఫికేట్ కోర్సు
  **అర్హత:** 10 + 2

ఈ విధంగా తొమ్మిది ప్రోగ్రామ్‌లను ప్రారంభిస్తున్నామని అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు పెంచిన దరఖాస్తు గడువు తేదీని ( డిసెంబరు 20 వతేదీ) సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ తొమ్మిది కోర్సులకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియను డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ వారు నిర్వహిస్తారని అన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ www.aknu.edu.in లేదా 7093008477 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.

# నాక్ లో మంచి గ్రేడ్ సాధించాలి

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**



కృష్ణమూర్తిని సన్మానించి అభినందిస్తున్న వీసీ

**మీడియాసెల్ 9.12.20** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయ నాక్ కమిటీ సభ్యులంతా సమిష్టిగా కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపుకు సబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "పరామర్శ ప్రోగ్రామ్" పేరుతో నాక్ కన్సల్టెంట్ ఆచార్య వి.కృష్ణమూర్తి గురువారం విశ్వవిద్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాక్ అవగాహన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి అనుభవాలను, సూచనలు, సలహాలు తీసుకొని త్వరితగతిన నాక్ గుర్తింపు సాధించాలని చెప్పారు. నాక్ గుర్తింపునకు అవసరమైన సెల్ఫ్ స్టడీ రిపోర్ట్ ను సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయానికి ఉన్న విలువైన ప్రత్యేక అంశాలను సెల్ఫ్ స్టడీ రిపోర్టులో వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కన్సల్టెంట్ ఆచార్య వి.కృష్ణమూర్తి అనుభవాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వీసీ ఆయన్ను శాలువాతో సన్మానించారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, నాక్ కోఆర్డినేటర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, నాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభా వాణి

## గురజాడ వేంకట అప్పారావు

(21-9-1862....30-11-1915)



"గురజాడ 1915 లో చనిపోలేదు, అప్పుడే అతను జీవించడం ప్రారంభించాడు" -అంటారు దేవులపల్లి కృష్ణశాస్త్రి.

గురజాడ గా మనము పిలుచుకునే కీ.శే. శ్రీ గురజాడ వెంకట అప్పారావు గారు అతి చిన్నవయసులో (53 సంవత్సరముల వయసులోనే) ఊర్ధ్వలోకమునకు వెళ్ళిపోయినా ఆయన సాహిత్య రచనలతో మన తెలుగువారి మనస్సులలో ఇప్పటికీ చిరంజీవిగా ఉన్నారు. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు భాషాసాహిత్యాల్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు !

తెలుగులో అనేక రచనలు చేసిన గురజాడ వాడుక భాషలో, విజయనగర ప్రాంత యాసలో రాసిన "కన్యాశుల్కం" నాటకం 100 సంవత్సరాల తరువాత కూడా ఈ నాటికీ పాఠకులను అలరిస్తూ ఉంది. ఈ నాటకం కన్నడం, ఫ్రెంచి, రష్యన్, ఇంగ్లీషు , తమిళం, హిందీ భాషల్లోకి అనువాదమైంది. 100 ప్రదర్శనలు పూర్తి చేసుకున్న మొదటి తెలుగు సాంఘిక నాటక కూడా ఇదే.

పుత్తడి బొమ్మా పూర్ణమ్మా అనే సుప్రసిద్ధ గేయం గురజాడ రచనల్లో మరొకటి. దీని ఇతివృత్తం కూడా కన్యాశుల్క దురాచారమే.తెలుగువారంతా ఏదో ఒక తరగతిలో తెలుగు పాఠ్య అంశంగా చదువుకున్న కరుణ రసాత్మకమైన ఈ గేయ కావ్యంలోని చివరి పద్యం ఇది.

"కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమి జేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా"

'దేశభక్తి' గేయం అంతర్జాతీయ సరిహద్దుల్లో ప్రవహించే అనంత భావాల సంగీతం.
ఆ ప్రముఖ గేయం లోని ఒక భాగం ఇది.

"దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
ఒట్టి మాటలు కట్టిపెట్టవోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్
పాడి పంటలు పొంగిపొరలే
దారిలోనువ్వు పాటు పడవోయ్
తిండి కలిగితే కండకలదోయ్
కండకలవాడేను మనిషోయ్"

ముత్యాలసరాల ద్వారా గేయకవిత్వంతో సంఘసంస్కరణ రచనలు చేశారు. కొండుభట్టీయం,బిల్హణీయం మరో రెండు నాటకాలు.

గిడుగు రామ్మూర్తి పంతులు గారి వ్యావహారిక భాషోద్యమం,కందుకూరి వీరేశలింగం గారి సంఘ సంస్కరణోద్యమం ప్రభావంతో నవయుగ కవితావైతాళికుడైన సాహిత్య సంస్కర్త గురజాడ.

తెలుగునాట సాంస్కృతిక పునరుజ్జీవనానికి అదుగుజాడ - శ్రీ గురజాడ.

# 20న ఏపీ సెట్

ఏపీ సెట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్) 2020 పకడ్బందీగా నిర్వహించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఏపీ సెట్ ను ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్నామని అన్నారు. హాల్ టికెట్లు ఈనెల 12వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 5980 మంది విద్యార్థులు సెట్ కు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గా ఆచార్య కొట్టి శ్రీరమేష్ వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల ద్వారా ఏపీ సెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. దీనిలో గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, బివిసి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పాలచర్ల, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి, ఎస్.కె.ఆర్. ఉమెన్స్ కాలేజ్, ఎస్.కె. వీటి కాలేజ్, రాజమండ్రి మరియు సూరంపాలెం లోని ఆదిత్య కళాశాలలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని సూచించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలియజేశారు.

# అలుపెరుగని సాధన.. విజయానికి పునాది




నా పేరు గాయత్రి. నేను 2014-2015 సం॥లో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బిఇడి, ఫిజిక్స్ చదివాను. క్యాంపస్ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉండటమే కాకుండా అక్కడి అధ్యాపకులు కూడా మాకు సరళిమైన పద్ధతిలో విద్యాబోధన చేసేవారు. అయితే చిన్నపటి నుంచి నాకు ప్రభుత్వ ఉద్యోగం చేయాలనేది ఒక కల. ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంటే చాలా కష్టం. కానీ ప్రయత్నించిచూస్తే సాధ్యం కానిది ఏమీ ఉండదు అన్నది నా నమ్మకం. అయితే మాది మధ్య తరగతి కుటుంబం అవ్వడం వల్ల మా నాన్నగారికి వచ్చే జీతంలోనే మా కుటుంబాన్ని పోషిస్తూ నన్ను, అన్నయ్యను కష్టపడి చదివించారు. నాన్న కష్టానికి తాను కూడా తోడుగా ఉండాలనే ఉద్దేశంతో మా అన్నయ్యను నా చిన్నతనంలోనే అనగా 10వ తరగతి పూర్తి చేసిన వెంటనే జాబ్కి అప్లయ్ చేస్తూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో ఇండియన్ ఆర్మీలో పడిన జాబ్కి అప్లయ్ చేసి ఉద్యోగాన్ని సాధించాడు. అప్పటి నుంచి మా అన్నయ్యనే స్ఫూర్తిగా తీసుకుని నేను కూడా నా ఇంటర్ మీడియట్ పూర్తి అయినప్పటి నుంచి కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో నోటిఫికేషన్ పడిన ప్రతిదానికి అప్లయ్ చేసేదాన్ని. ప్రతి పరీక్ష రాస్తూ ఉత్తీర్ణత సాధించలేక పోవడానికి గల కారణాలను విశ్లేషించుకుంటూ ఉండేదాన్ని. అటువంటి తప్పిదాలు మరలా చేయకుండా ఉండేందుకు ప్రతిదీ ప్రణాళికబద్ధంగా చదువుకుంటూ విజయాన్ని సాధించాలని కష్టపడి చదువుతుండేదాన్ని. అలా ప్రయత్నిస్తున్న తరుణంలోనే నాకు 2016లో విడుదలైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్గా ఉద్యోగాన్ని సాధించి ప్రస్తుతం కృష్ణాజిల్లాలోని కైకలూరు మండలంలో పనిచేస్తున్నాను. చివరిగా ఒక్క మాట చెప్పలానుకుంటున్నాను. విజయం కన్నా దాని కోసం మన చేసే ప్రయత్నం చాలా గొప్పది. అలాంటి విజయం సాధనలో ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించే వరకు అలుపన్నది లేకుండా పోరాడు.. సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే విశ్వం మొత్తం మనకి అనుకూలంగా మారి మనకు సహకరిస్తుందనేది నా విషయంలో నిజమైంది. మరి మీ విషయంలో కూడా నిజమవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అంతేకాకుండా ఈ రోజు ఈ సందర్భంగా నేను నాకు విద్య నేర్పించిన ఉపాధ్యాయులకు, నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నా వెనుక ఉండి నా ఈ విజయంలో ప్రధానపాత్ర వహించి నన్ను ప్రోత్సహించిన వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**పూర్వ విద్యార్థి, కెఎల్ఎస్. గాయత్రి,**
**ఎస్ఐ కైకలూరు పోలీస్ స్టేషన్**

## ఏయూ వీసీని కలిసిన రిజిస్ట్రార్



**మీడియాసెల్ 12.12.20** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కీలకమైన వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ పదవులను చేపట్టిన తొలి వ్యక్తిగా, విద్యావేత్తగా, ఉత్తమ పరిశోధకులుగా ప్రసాదరెడ్డి ఉన్నారని అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధిలోనికి తీసుకువెళ్ళాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

# జీవవైవిధ్యంలో రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

జీవవైవిధ్యం మరియు పరిరక్షణలో రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం బోటనీ విభాగం మరియు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. 'ట్రెండ్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ బయోడైవర్సిటీ అసెస్మెంట్' అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని జీవవైవిధ్యం పరిరక్షణలో విశేషమైన మార్పు తీసుకురావచ్చని అన్నారు. రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ కోసం అందుబాటులో ఉన్న సాఫ్ట్వేర్పై అధ్యయనాలు చేయాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతుందని దానిని సమాజహితం కోసం ఉపయోగించే విధంగా పరిశోధనలు జరగాలని తెలిపారు. జీవవైవిధ్యాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, ఈసీ మెంబర్ ఆచార్య జె.సుజాత, వక్తలు డా.సి.సుధాకర్ రెడ్డి, డా.ఎస్.నాగరాజు, విభాగ అధ్యాపకులు కన్వీనర్ డా .కె. సామ్యూల్ కుమార్, ఎం. ప్రజ్ఞ, డా.వి.పద్మావతి, డా.ఎల్. ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ విద్యాలయ ప్రాంగణం.. పర్యావరణం

మొక్కే ప్రాణాధారం! ఈ ప్రాంగణంలో గడ్డిమొక్క కూడా అందమైన దృశ్యమే.ఇక్కడ ప్రతి మొక్క ఒక పసిపాప బోసి నవ్వు. ఇక్కడ అడుగు పెట్టే సరికి ప్రతి మనిషి పర్యావరణంతో మమేకమౌతాడు. కవి అవుతాడు.పసిపిల్లవాడౌతాడు. సూర్య చంద్ర కిరణాలు ఇక్కడి వరకు తెల్లగా ప్రకాశించి నేలపైకి వచ్చేసరికి ఆకుపచ్చగా మారిపోతాయి. పచ్చాపచ్చని వెలుగు,వెన్నెల అవుతాయి.ఈ చెట్ల మధ్య,చిగుళ్ల మధ్య మనిషి నిజమైన మానవత్వాన్ని ఆవిష్కరించు కోవాలి. జ్ఞానాన్ని సంపాదించుకుని పరమ పట్టభద్రుడై సమాజ సర్వతోముఖాభివృద్ధి వైపునకు అడుగులు వేయాలి. ఇది విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉద్దేశం..ఆశయం..ఆలోచన!! "చిగుళ్ల ఎర్రదనంతో, పువ్వుల తెల్లదనంతో,ఆకుల పచ్చదనంతో ఉంటుంది మొక్క. అందుకే మొక్క "భారత జాతీయ పతాక!"అన్నారు కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి గారు. మర్రి , వేప , రావి, మోదుగ, కదంబం, దేవకాంచనం, బోగన్విల్లా, పొగడ,తురాయి,ఫాక్స్ టైల్,కానుగ, కాడమల్లి,ఎవెన్యూ మొక్కలు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో చల్లని నీడను,ప్రాణవాయువును అందించే అపురూపమైన వృక్షజాతి.వీటి నీడన విద్యార్థిగణం తమ భవిష్యత్ ప్రణాళికల్ని రచించుకుంటుంది.



అశ్వత్థం (రావి), కదంబ వృక్ష శ్రేణి

## ప్రకృతి ఒడిలో









నీరే ప్రాణాధారం



ఫాక్స్‌టైల్ మొక్కలు





కర్తవ్య దక్షులు.. ఉపకులపతి వర్యులు



విశ్వవిద్యాలయానికి ఉచితంగా మొక్కల్ని సమకూర్చిన వాదాన్యులు

శ్రీ కుప్పాల దుర్గారావు
సప్తగిరి నర్సరీ,కడియపులంక

**వృక్షదాత సుఖీభవ!!**




## వెయ్యి మొక్కలు నాటాం



మొక్కలు నాటడం, ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచటంతో పాటు నియా వాకియా ట్రీ ప్లాంటేషన్... 1000 మొక్కలు నాటడం జరిగింది.వాటిని రక్షించే పనిలో ఉన్నాం. పూల మొక్కలతో, ఎవెన్యూ మొక్కలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం పచ్చగా, అందంగా, ఆహ్లాదంగా ఉంచటం కోసం నిరంతర ప్రయత్నం జరుగుతోంది.


**బాసంశెట్టి రాంగోపాల్ అసిస్టెంట్ డైరెక్టర్ - ఫిజికల్ ఎడ్యుకేషన్.**
**ఇన్చార్జి కోఆర్డినేటర్ గార్డెనింగ్ , శానిటేషన్ సెక్యూరిటీ.**



కానుగ చెట్లు




మోదుగ



పొగడ



దేవకాంచనం



కాడమల్లి, దేవకాంచనం, తాళ వృక్షాలు

ప్రచురణ మీడియా సెల్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్:- nannayavani@aknu.edu.in